## కార్మికులకు సెలవులు

ఎదులాపురం, జనవరి 14: జాతీయ పండుగలు, ఇతర సెలవుల చట్టం ప్రకారం అన్ని షాపుల్లో, బట్టలదుకాణం, జిన్నింగ్, కర్మాగారాల్లో పనిచేస్తున్న కార్మికులకు 2024 సంత్సరానికి వేతనాలతో కూడిన సెలవులు మంజూరు చేసిందని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రాజలింగు ఒక ప్రకటనలో తెలిపారు. రిపబ్లిక్ డే, మహా శివరాత్రి (మరుసటి రోజు), రంజాన్, మేడే, స్వాతంత్ర దినోత్సవం, గాంధీ జయంతి, విజయదశమి(దసరా), క్రిస్మస్ రోజున సెలవులు ప్రకటించారు. దుకాణం యజమాని, కార్మికుడి సమ్మతితో ఆ రోజుకు కార్మికుడికి ఇచ్చే వేతనం రెండింతలు చెల్లించాల్సి ఉంటుందన్నారు.

**లైసెన్స్ రెన్యువల్ చేసుకోవాలి**

జిల్లాలోని అన్ని రంగాలకు చెంది దుకాణాలకు సంబంధించిన లైసెన్స్‌లను కార్మిక శాఖకు రెన్యువల్ చేసుకోవాలని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రాజలింగు తెలిపారు. దుకాణాల యజమానులు తమ షాపులకు సంబంధించిన లైసెన్స్ రెన్యువల్ చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. పెండింగ్‌లో ఉన్న లైసెన్స్‌లు రెన్యువల్ చేసుకోలేని వారికి షోకాజ్ నోటీసులు అందిస్తామని తెలిపారు.

## యువకుడి ఆత్మహత్య


అక్షయ్(ఫైల్)

జైనథ్, జనవరి 14: మండలంలోని పెండల్‌వాడ గ్రామానికి చెందిన గెడాం అక్షయ్(24) కడుపు నొప్పి తాళలేక శనివారం రాత్రి ఓ పంట పొలంలోని చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..అక్షయ్ కడుపునొప్పి భరించలేక ఈ బలవన్మరణానికి పాల్పడ్డాడని తెలిపారు. తండ్రి రవీందర్ రెండేళ్ల క్రితం మృతి చెందగా, తల్లి అరుణ వ్యవసాయ కూలీగా పని చేస్తున్నది. అన్న దశరథ్ ఫిర్యాదు మేరకు ఆదివారం ఉదయం ఎస్ఐ పురుషోత్తం సంఘటనా స్థలానికి చేరుకొని శవ పంచానామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఆదిలాబాద్ రిమ్స్ దవాఖాన మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. కాగా రిమ్స్ దవాఖానలో ఎమ్మెల్యే పాయల్ శంకర్, మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న, పర్ధాన్ సమాజ్ జిల్లా అధ్యక్షుడు దుర్వ నగేశ్, డివిజన్ అధ్యక్షులు గొడం గంగారాం, పర్ధాన్ సమాజ్ నాయకులు సిడాం రాకేశ్, దేవిదాస్, గేడం విఠల్, గేడం శ్రీనివాస్, దిలీప్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## అయోధ్యకు ముగ్గురికి ఆహ్వానం

బజార్‌హత్నూర్, జనవరి 14: అయోధ్యలో ఈనెల 22న శ్రీరాములోరి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి అయోధ్య తీర్థక్షేత్ర ట్రస్ట్ నుంచి ఆదివారం బజార్‌హత్నూర్ మండల కేంద్రానికి చెందిన ముగ్గురికి ఆహ్వానం అందింది. బజార్‌హత్నూర్ గ్రామానికి చెందిన బొజ్జవార్ సంతోష్, బొజ్జవార్ వీరనందయ్య, పండరికి ఈ అవకాశం దక్కింది. రామమందిరం నిర్మాణం కోసం వీరు బజార్‌హత్నూర్ నుంచి అయోధ్య వరకు పాదయాత్ర చేశారు. ఆదిలాబాద్ జిల్లాలో ఇప్పటివరకు 18 మందికి ఆహ్వానాలు అందగా, అందులో మండల వాసులు ముగ్గురు ఉన్నారు.

## అక్షింతల పంపిణీ

బోథ్, జనవరి 14: సొనాల మండలంలోని పార్డి(కే) గ్రామంలో ఆదివారం అయోధ్య నుంచి వచ్చిన శ్రీరాముడి అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మెస్రం భూమన్న, పటేల్ అమృత్‌రావ్, దేవరి, బాదిరావ్, తుకారాం, దేవ్‌రావ్, సురేశ్, సోము, సంతోష్, సీతారాం పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగాధర్‌కు సన్మానం


సన్మానిస్తున్న కాలనీ అధ్యక్షులు, సభ్యులు

ఎదులాపురం,జనవరి 14: తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొండూరు గంగాధర్ ఎన్నికయ్యారు. ఈమేరకు ఆదివారం జిల్లా కేంద్రంలోని సరస్వతీనగర్ పంచముఖీ హనుమాన్ ఆలయ ఆవరణలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. మున్సిపల్ కమిషనర్ సీవీఎన్ రాజు, కౌన్సిలర్ భరత్ కుమార్, కాలనీ అధ్యక్షుడు శ్యామ్, కార్యదర్శి కృష్ణ, కోశాధికారి చందు, సభ్యులు గం గన్న, ఏ.శ్రీనివాస్, ఏ.రాజన్న, కే దేవిదాస్, డీ రాజు, ఏ.అశోక్ ఉన్నారు.

## ఐటీడీఏ సపోట పంట వేలం

ఉట్నూర్,జనవరి 14: ఉట్నూర్ ఐటీడీఏ పరిధిలోని ఉద్యానవన నర్సరీలోని సపోట పంటను వేలం వేయనున్నట్లు పీవో చాహత్ బాజ్‌పాయ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉద్యానవనంలో 128 సపోట చెట్లు ఉన్నాయని వాటిని యాజమాన్య పద్ధతులు పాటించి సాగుచేసినట్లు తెలిపారు. ఆసక్తిగల వ్యాపారులు, సంస్థలు ఈనెల 19న సాయంత్రం 4 గంటలకు ప్రాజెక్ట్ అధికారి ఆధ్వర్యంలో జరిగే వేలం పాటలో పాల్గొనాలని కోరారు. ఇతర వివరాలకు హార్టికల్చర్ అధికారిని సంప్రదించవచ్చని సూచించారు.

## విద్యుదాఘాతంతో ఇల్లు దగ్ధం

నార్నూర్,జనవరి14: మండలంలోని నాగల్‌కొండ గ్రామానికి చెందిన జాదవ్ హేమంత్‌రావు శనివారం రాత్రి షాట్‌సర్క్యూట్‌తో ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇంట్లో ఒక్క సారిగా మంటలు చెలరేగడంతో ఇరుగుపొరుగు వారు వచ్చి మంటలు ఆర్పే లోగా తులం బంగారం, రూ.2లక్షల నగదు, నిత్యావసర సరుకులు, ఇతర సామగ్రి కాలి బూడిదైంది. ఇట్టి విషయాన్ని రెవెన్యూశాఖ అధికారులకు సమాచారం అందించారు. ఆదివారం డిప్యూటీ తహసీల్దార్ అమృత్‌లాల్ సంఘటనా స్థలానికి వెళ్లి వివరాలు నమోదు చేసుకున్నారు. ఆస్తి నష్టాన్ని ప్రభుత్వానికి నివేదిస్తామని, ఆదుకునేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. గర్భి వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకుడు(న్యాయవాది) కుటుంబ సభ్యులను పరామర్శించారు. తనవంతు సహాయం అందించారు. నాయకులు ఉత్తమ్, జాదవ్ ప్రకాశ్, రాథోడ్ సుభాష్, గ్రామ పెద్దలు ఉన్నారు.

## వన్ టౌన్ పరిధిలో ముగ్గురి రిమాండ్

ఎదులాపురం,జనవరి14: పట్టణంలో పలు చోట్ల దొంగతనాలకు పాల్పడిన ముగ్గురిని ఆదివారం రిమాండ్ చేసినట్లు వన్‌టౌన్ సీఐ కే.సత్యనారాయణ తెలిపారు. రవీంద్రనగర్‌కు తుల్జాపూరే అజయ్, టీచర్‌కాలనీకి మినుగు రాజేశ్వర్, కొలిపూరకు ఎస్కే సమీర్‌ను ఆదివారం పంజాబ్‌చౌక్ సమీపంలో అదుపులోకి తీసుకొని విచారించగా, దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారు. దీంతో వన్‌టౌన్ ఎస్ఐ నారాయణ కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

## ఒకరి అదృశ్యం

ఎదులాపురం, జనవరి14: మావల పోలీస్ స్టేషన్ పరిధిలోని మణిపూర్‌కాలనీలో నివాసం ఉండే వెలడే జయ కుమారుడు వెలడే హరీశ్(24) ఆదివారం నుంచి కనిపించడం లేదని మావల ఎస్ఐ వీ విష్ణువర్ధన్ తెలిపారు. ఈమేరకు వివరాలను వెల్లడించారు. ఈ నెల 9వ తేదీన వెలడే హరీశ్, అల్లోల నిఖిల్‌తో కలిసి మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఉజ్జయిని ఆలయ దర్శనానికి వెళ్లారు. ఈ నెల 12న తిరుగు ప్రయాణమయ్యారు. తల్లి జయ ఫోన్ చేయగా, ముత్కేడ్ జంక్షన్ వరకు వచ్చినట్లు తెలిపాడు. కొడుకు ఆదివారం వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో తల్లి మావల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పారిశుధ్యం అస్తవ్యస్తం

- చెత్తాచెదారంతో నిండిన డ్రైనేజీలు
- వీధుల్లో పారుతున్న మురుగు
- పట్టని అధికార యంత్రాంగం
- పూడికతీయాలని కోరుతున్న ప్రజలు


నిర్మాణం పూర్తయిన బోథ్-నిగిని డబుల్ రోడ్డు

నార్నూర్, జనవరి 14: ఉమ్మడి మండలంలోని 48 గ్రామ పంచాయతీలతో పాటు పరిధిలోని గూడేలు, తండాల్లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. డ్రైనేజీలన్నీ చెత్తాచెదారంతో నిండిపోయాయి. దీంతో మురుగు నీరంతా వీధులు, రోడ్లపై ప్రవహిస్తూ దుర్వాసన వస్తున్నది. దీంతో దోమలు వ్యాప్తి చెందున్నాయి. దీని ద్వారా రోగాలు వ్యాప్తి చెందే అవకాశం ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పట్టని అధికార యంత్రాంగం**

గ్రామాలు,తండాల్లో ఇండ్ల నుంచి వచ్చిన నీరు పూడిక తీయకపోవడం కారణంగా డ్రైనేజీల్లో చేరి ఎక్కడికక్కడ నిలిచిపోతున్నది. దీంతో ఆయా చోట్ల దోమలకు నిలయంగా మారి, ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీనికి తోడు చెత్తాచెదారం, ప్లాస్టిక్ కవర్ల వంటి వ్యర్థ పదార్థాలు తోడు కావడంతో మురుగు నీరు ఎక్కడికక్కడ నిలిచి దుర్వాసన వస్తున్నది. దోమల కారణంగా రాత్రిపూట కంటిమీద కునుకులేకుండా పోతున్నదని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. దోమల వల్ల విషజ్వరాలు సోకి దవాఖానల్లో చేరి ఆర్థికంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగు నీరు సక్రమంగా కాలువల్లో ప్రవహించేలా పారిశుధ్య పనులు చేపట్టాలని, దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం..**



డ్రైనేజీల్లో పూడికతీతపై నిర్లక్ష్యం వహిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటాం. ఎక్కడైన మురుగు నీరు నిలిచిపోతే వెంటనే ఫిర్యాదు చేస్తే పూడిక తీయించడం లాంటి పనులు చేయిస్తాం. డ్రైనేజీల్లో దుర్వాసన రాకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు ఇచ్చాం. ప్లాస్టిక్ వ్యర్థాలు డ్రైనేజీల్లో వేయకుండా ప్రజలు సహకరించాలి. పారిశుధ్య చర్యలు చేపడుతాం.

-కావల రమేశ్,ఎంపీడీవో,నార్నూర్


బాధిత కుటుంబీకులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి రామన్న

## బాధిత కుటుంబాలకు పరామర్శ

జైనథ్, జనవరి 14 : మండలంలో పలు కుటుంబాలను మాజీ మంత్రి జోగు రామన్న పరామర్శించారు. మండలంలోని జామిని గ్రామం దత్తగూడకు చెందిన కొంద్ర కేశవ్ ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు. అంతకుముందు పెండల్‌వాడలో గేడం అక్షయ్ మృతి పట్ల సంతాపాన్ని తెలిపారు. రిమ్స్‌లో మృతదేహాన్ని సందర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు జగదీశ్, విజ్జగిరి నారాయణ, తదితరులున్నారు.

## సేంద్రియ పంటలను ఆదరించాలి

ఎదులాపురం,జనవరి14: జిల్లా జైలులోని వ్యవసాయ క్షేత్రంలో ఖైదీలతో సేంద్రియ పద్ధతిలో పండిస్తున్న పంటలను జిల్లా ప్రజలు కొనుగోలు చేసి ఆదరించాలని సూపరింటెండెంట్ అశోక్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని స్టేడియం ఎదుట జైలు కానిస్టేబుల్ సమక్షంలో కిలో రూ.40 చొప్పున బొప్పాయి విక్రయించారు.

## ఆత్మీయ సమ్మేళనం


ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన పూర్వ విద్యార్థులు

తాంసి, జనవరి 14 : మండలంలోని పొన్నారి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-06 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. గురువులతోపాటు విద్యార్థులు అప్పటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అప్పటి ప్రధానోపాధ్యాయులు కిషన్‌రావ్, దినేశ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానంలో గౌరవాన్ని పొందినప్పుడే ఉపాధ్యాయులకు గుర్తింపు లభిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా గురువులను సన్మానించారు. పూర్వ విద్యార్థులు అడెల్లు, రవి కిరణ్, నరేశ్, దర్శనాల సతీశ్, శివకుమార్, రవి, మహేశ్, స్వర్ణలత, వాణి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## కనుల పండువగా గోదా రంగనాథుల కల్యాణం


వేడుకకు హాజరైన భక్తులు

తాంసి(తలమడుగు), జనవరి 14: తలమడుగు మండలంలోని భరంపూర్ కొండపై వెలిసిన శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం శ్రీ గోదాదేవి రంగనాథ స్వామి కల్యాణం కనుల పండవగా నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు కేదారేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛారణలతో ఈ వేడుక నిర్వహించారు. శ్రీనివాసుల కల్యాణాన్ని చూడడానికి భరంపూర్ చుట్టు పక్క గ్రామాలతోపాటు జిల్లా వ్యాప్తంగా భక్తులు రావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి మెట్టె కిరణ్‌కుమార్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు ఆలయ పూజారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు కే ప్రతాప్, కోశాధికారి బర్కం మల్లేశ్, బీఆర్ఎస్ నాయకులు గజానన్, చందు, మున్నా పాల్గొన్నారు.

**భక్తిశ్రద్ధలతో గోదాదేవి కల్యాణం**

తాంసి(భీంపూర్), జనవరి 14: మండలంలోని నిపాని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఆదివారం గోదాదేవి రంగనాథ కల్యాణం వైభవంగా నిర్వహించారు. జాతరకు గ్రామస్తులు హాజరయ్యారు. సర్పంచ్ కేమ ప్రమీల, ఆలయ కమిటీ అధ్యక్షుడు గంగాధర్ రెడ్డి, వేద పండితులు రాంగోపాల్, కల్యాణాచార్యులు, ఉమాకాంత్ శర్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసికోల్లాసం

- మాజీ ఎంపీ గోడం నగేష్
- బజార్‌హత్నూర్, బోథ్ మండలాల్లో పర్యటన

బజార్‌హత్నూర్, జనవరి 14: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతున్నదని బజార్‌హత్నూర్ మాజీ ఎంపీ గోడం నగేశ్ అన్నారు. మండలంలోని గులాబ్ తండా గ్రామంలో ఆదివారం సర్పంచ్ విద్యాసాగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ టోర్నమెంట్ పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందన్నారు. క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని కోరారు. క్రీడాకారులతో కబడ్డీ కూతకెళ్లి నూతనోత్తేజం కలిగించారు. నాయకులు గోవింద్, వినోద్, రమణ, యోగి, ఉత్తం, నాందేవ్, గణేశ్, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

**బాధిత కుటుంబాలకు పరామర్శ**

బోథ్, జనవరి 14: మండలంలోని ఖండిపెల్లి గ్రామానికి చెందిన డిప్యూటీ కలెక్టర్ రాథోడ్ మోహన్ సింగ్ కూతురు ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని మాజీ ఎంపీ గొడం నగేష్ వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం ధన్నూర్ గ్రామానికి చెందిన డాక్టర్ సదాశివ్ నానమ్మ మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. పీఏసీఎస్ చైర్మన్ కదం ప్రశాంత్, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, సీనియర్ నాయకులు రాజేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీలు ఎం.రాజేశ్వర్, మహిపాల్, గొడం జుగాదిరావ్, సర్పంచ్‌లు విజయ్, లింగు, సురేశ్, డైరెక్టర్ శ్రీను, నాయకులు రామారావ్, జగన్, అఖిల్ పాల్గొన్నారు.


బజార్‌హత్నూర్ గులాబ్ తండాలో కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న మాజీ ఎంపీ


చైతన్య యాత్ర పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు, గ్రామస్తులు

## జన చైతన్య యాత్రను విజయవంతం చేయాలి

బోథ్, జనవరి 14: జన చైతన్య యాత్రను విజయవంతం చేయాలని ఆదివాసీ తెగల సమన్వయకర్త చెంచు రామకృష్ణ అన్నారు. మండలంలోని పట్నాపూర్, మేడిగూడ, డీప్‌గూడ, ఇంకర్‌పెల్లి, చింతగూడ, బాబెర, కొత్తపల్లి, నక్కలవాడ గ్రామాల్లో ఆదివారం జన చైతన్య యాత్రను విజయవంతం చేయాలని గ్రామస్తులతో కలిసి అవగాహన సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీల సమస్యల పరిష్కారం కోసం మార్చిలో చలో జోడే ఘాట్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో ఆదివాసీ తెగల రిజర్వేషన్‌లో వలసవాదులను తొలగించడం, జీవో నంబర్.3, ఆదివాసీ ధార్మిక పరిషత్ ఏర్పాటు, 1/70 ఎల్టీఆర్ పీసా చట్టాల అమలుకు ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని ఆదివాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పట్నాపూర్ సర్పంచ్ పంద్రం సుగుణ, సర్మెడి ఆడెం భీంరావ్, న్యాయవాది పంద్రం శంకర్, మడావి లాల్‌దేవ్ పటేల్, నీలకాంత్‌రావ్, గోపాల్, కనక అమృత్‌రావ్, మడావి శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని వినతి

ఇచ్చోడ, జనవరి 14: సిరికొండ మండలంలో కొత్తగా ఏర్పడిన కోసుగూడ గ్రామంలో రోడ్డు, స్కూల్, విద్యుత్ సౌకర్యం కల్పించాలని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆడే గజేందర్‌ను ఆదివారం గ్రామస్తులు కోరారు. కోసుగూడ గ్రామాన్ని సందర్శించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు షేక్ ఇమామ్, మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు నవీన్, సీనియర్ నాయకులు మాధవ్ పటేల్, గ్రామస్తులు పెందూర్ లక్ష్మణ్ పాల్గొన్నారు

## వీధికి నామకరణం



పూజలు చేస్తున్న సర్పంచ్ జనార్దన్

ఉట్నూర్ రూరల్, జనవరి 14: మండలంలోని లక్కారం గ్రామ పంచాయతీలో నవోదయ నగర్ సమీపంలో కొత్త వీధికి కిసాన్ నగర్‌గా నామకరణం చేశారు. వీధి ఏర్పాటుకు రైతులు బోర్డు ఏర్పాటు చేయగా ఆదివారం సర్పంచ్ రాథోడ్ జనార్దన్ పూజలు చేశారు. రైతులు భక్తు రాజన్న, సాడిగే రాజేశ్వర్, లింగన్న, బండి విజయ్, మల్లేశ్, విక్రమ్, జయరాజ్, రాజన్న తదితరులున్నారు.

## గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలి


క్రికెట్ పోటీలను ప్రారంభించిన కైలేశ్వరీసాగర్

నార్నూర్, జనవరి 14: గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలని సర్పంచ్ మడావి కైలేశ్వరీ సాగర్ అన్నారు. మండలంలోని బాబేఝరి పంచాయతీ పరిధిలోని మంజ్రి గ్రామంలో ఆదివారం పెందోర్ రామారావుపటేల్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ పోటీలను నిర్వహించారు. రామారావు పటేల్ చిత్రపటానికి నివాళులర్పించారు. క్రికెట్ పోటీలను సర్పంచ్ ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఉప సర్పంచ్ తోడసం గోపాల్, పెందోర్ మనోహర్ పటేల్, కారోబారి మడావి దినేశ్, పంచాయతీ కార్యదర్శి విజయ్‌కుమార్, మడావి దేవ్‌రావు, గుణవంత్‌రావ్, జుగాదిరావ్, సురేశ్, ప్రభు, బలావంత్, మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు, యువకులు ఉన్నారు.

## అంబేద్కర్ సంఘం నూతన కమిటీ

ఉట్నూర్, జనవరి 14: అంబేద్కర్ ఆశయ సాధన కమిటీని ఆదివారం స్థానికంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బిరుదుల లాజర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తిబోటే ముకుంద్‌రావు, ఉపాధ్యక్షులుగా గైక్వాడ్ భరత్, హరీశ్, ప్రధాన కార్యదర్శులుగా దూట రాజేశ్వర్, అరికెల్ల పరమేశ్వర్, జాయింట్ సెక్రటరీగా రాములు, అచ్చ దేవానందం, విజయ్‌కుమార్, ప్రచార కార్యదర్శులుగా వెంకటేశ్, కాటం ప్రభాకర్, సభ్యులుగా రాజ్‌కుమార్, రవి, రోషన్, అజయ్, దివాకర్, ఈ కార్యక్రమంలో సీనియర్ దళిత నాయకులు దావుల రమేశ్, లింగంపల్లి చంద్రయ్య, అరికెల్ల అశోక్, బండి విజయ్, కాటం రమేశ్, కొత్తపెల్లి మహేందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.


నినాదాలు చేస్తున్న నాయకులు

## మాల సంక్షేమ సంఘం కార్యవర్గం


ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గ సభ్యులు

తాంసి, జనవరి 14: మండలకేంద్రంలో మాల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గౌరవాధ్యక్షులు మలపతి విలాస్ మాట్లాడుతూ అధ్యక్షుడిగా కమ్మరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ముచ్చరగు ప్రధాన కార్యదర్శిగా కారం దేవదాస్, కోశాధికారిగా సూరం భూమన్న, ప్రచార కార్యదర్శిగా మధు, జనరల్ సెక్రటరీలుగా అశోక్, మల్లయ్యను ఎన్నుకున్నారు. మాలల సంక్షేమానికి తనవంతుగా కృషి చేస్తామని వెల్లడించారు. నాయకులు పాల్గొన్నారు.


భోగీ మంటలు వేస్తున్న ఉపాధ్యాయురాళ్లు


పతంగులతో యువకులు

## ముగ్గుల పోటీలు.. పతంగుల సందడి

ఆదిలాబాద్ రూరల్, జనవరి 14 : జిల్లా వ్యాప్తంగా సంక్రాంతి పండుగ సంబురం కనిపిస్తున్నది. పతంగు షాపుల వద్ద సందడి నెలకొంది. పిల్లలను ఆకర్షించేలా రకరకాల ఆకృతుల్లో పతంగులు దర్శనమిస్తుండగా, పండుగ నేపథ్యంలో ప్రధాన వీధులు కిటకిటలాడుతున్నాయి. చైనా మాంజా విక్రయించొద్దని అధికారులు సూచిస్తున్నారు.

ఆదిలాబాద్ ఫొటోగ్రాఫర్, జనవరి 14: ఇచ్చోడ మండలంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో ఆదివారం మహిళలకు ముగ్గుల పోటీలు, పిల్లలకు పతంగులు, బంతి కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బిల్కిస్, నిర్వాహకులు కపిల్ రెడ్డి, అనూరాజ్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

ఎదులాపురం, జనవరి14: పట్టణంలోని మహాలక్ష్మీవాడకు చెందిన బండారు రమేశ్ ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులకు మార్నింగ్ వాకర్స్ ఆర్థిక చేయూతనందించారు. జిల్లా కేంద్రంలోని బాధిత కుటుంబ సభ్యులకు మార్నింగ్ వాకర్స్ పోగుచేసిన రూ.18 వేల నగదును ఆదివారం అందజేశారు. ఇందులో కనుకుంట్ల రాంచందర్, పెరక గంగయ్య, గంపల ప్రభాకర్, మూగ సుభాష్, ప్రకాశ్, సంతోష్, వెంకన్న, పులి నగేశ్, బండ అజయ్, ఈశ్వర్, రాజు, కార్తీక్, స్వామి, గంగన్న ,బాపూరావు, ఆశన్న, లింగన్న, అరవింద్, నర్సింగ్, సత్యంగౌడ్, సంతోష్ రెడ్డి ఉన్నారు.


ఆర్థిక సహాయం అందజేస్తున్న మార్నింగ్ వాకర్స్